క్లుప్తంగా

అనుమతులు లేకుండా పాఠశాలలు నిర్వహిస్తే చర్యలు

రాజాపేట : అనుమతులు లేకుండా పాఠశాలలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని మండల విద్యాధికారి కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరానికి సేయింట్ జకారియాస్ జాల, మోంటిసోరి హైస్కూల్, నేతాజీ ప్రాథమికోన్నత పాఠశాల, గుడ్ షేఫర్డ్ ప్రాథమిక పాఠశాల, బొందుగుల ప్రైవేటు పాఠశాలలకు మాత్రమే అనుమతులు ఉన్నాయన్నారు. అనుమతి ఉన్న పాఠశాల్లో మాత్రమే విద్యార్థులను చేర్పించాలని తెలిపారు.

సుందరయ్య కాలనీలో డ్రెయినేజీలు నిర్మించాలి



డ్రెయినేజీలను పరిశీలిస్తున్న నాయకులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య కాలనీలో డ్రెయినేజీలు నిర్మించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి కూరపాటి రాములు డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం నాయకులు పర్యటించారు. మురుగు కాల్వలు లేక వీధులపై పారుతున్న మురుగునీటిని పరిశీలించారు. వీధుల వెంట పిచ్చి మొక్కలు పెరిగాయని వాటిని తొలగించాలని కోరారు. కాల్వలు మంజూరు చేశామని అధికారులు చెబుతున్న ఇప్పటి వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న నాయకులు

తుర్కపల్లి: మండలంలోని పల్లెపహాడ్, గంధమల్ల, బాబుల్‌నాయక్ తండా, వేల్పుపల్లి, వీరారెడ్డిపల్లి, ధర్మారం గ్రామాలకు చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లెపహాడ్ సర్పంచ్ సొక్కుల మోహన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కొమ్మిరిశెట్టి నర్సింహులు, మాజీ సర్పంచ్ శ్రీశైలం, తలారి శ్రీనివాస్, భాస్కర్‌నాయక్, కనకరాజు, గుంటి శ్రీనివాస్, బాల్‌రాజు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని మరిపడిగ గ్రామానికి చెందిన సజ్జనం సోమయ్యకు మంజూరైన రూ.2.50 లక్షల ఎల్‌ఓసీని మంగళవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులు మూసివేయాలి



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

గుండాల : మండలంలోని అంబాల గ్రామంలో బెల్టు షాపులను మూసి వేయాలని కోరుతూ ఆ గ్రామస్తులు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌తో పాటు మోత్కూరు ఎక్సైజ్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాస భాషిరెడ్డి, ఎంపీటీసీ పొన్నగాని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు చేయడం తగదు



మాట్లాడుతున్న సీత వెంకటేశం

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ పరిధిలోని 3వ వార్డును అభివృద్ధి చేయడం లేదని మున్సిపల్ చైర్‌పర్సన్‌పై ఆరోపణలు చేయడం తగదని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేశం అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ చైర్‌పర్సన్‌పై ఆ వార్డు కౌన్సిలర్ సుర్కంటి జ్యోతి చేస్తున్న అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రేవనపల్లికి సీసీ రోడ్లు, డ్రైనేజీ కోసం రూ.22 లక్షలు ఖర్చు చేయగా ఇటీవల పైప్‌లైన్‌కు రూ.3లక్షలు, శ్మశానవాటిక అభివృద్ధికి రూ.3 లక్షలు కేటాయించామని తెలిపారు. అసత్య ఆరోపణలు చేస్తూ అభివృద్ధిని అడ్డుకోవద్దన్నారు. సమావేశంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు రావుల లావణ్యశ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చంద్రం యాదవ్, మహేశ్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లేశ్, కార్యదర్శి సీత శ్రవన్, వార్డు అధ్యక్షుడు గోదాసు సీతయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించేందుకు 'సీఎం కప్'

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



చౌటుప్పల్ : కబడ్డీ ఆడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ

చౌటుప్పల్ : క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ప్రభుత్వం సీఎం కప్ నిర్వహిస్తుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని ముస్కు మధుసూదన్‌రెడ్డి వ్యాయామ కళాశాలలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్య తెలంగాణకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. బడి, గుడి మాదిరిగానే యువత ఆటస్థలాలకు విలువ ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపీడీఓ సందీప్‌కుమార్, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ ఆలె నాగరాజు, వివిధ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఉన్నారు.

క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తున్న ప్రభుత్వం

సంస్థాన్ నారాయణపురం: ప్రభుత్వం క్రీడల కు అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సర్వేల్ గ్రామంలో నిర్వహిస్తున్న మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రాజు, ఎంపీడీఓ రాములు, ప్రేమ్‌చందర్‌రెడ్డి, వీరమళ్ల వెంకటేశం, కత్తుల లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల్లో మంగళవారం సీఎం కప్ క్రీడా పోటీలను ఎంపీపీ గంధమల్ల అశోక్, మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞానప్రకాష్, తహసీల్దార్ రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ పి.చక్రపాణి, ఎంపీఓ సలీం, క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీగా పూల నాగయ్య, పుట్ట మల్లేషం, రాములు పాల్గొన్నారు.

వలిగొండ : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడుతాయని సర్పంచ్ బోళ్ల లలితా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన సీఎం కప్ క్రీడోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గీతారెడ్డి , మండల ప్రత్యేక అధికారి ప్రశాంత్ రెడ్డి , ఎంపీటీసీ కుందారపు యశోదా కొమురయ్య , వైద్యాధికారి జ్యోతి , కృష్ణారెడ్డి నిరంజన్ వలి , ఉపాధ్యాయులు చండీ దాస్ , స్వామిరాజ్ , మల్లేశం , మమత , జయరాని , మాధవి పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

రామన్నపేట : యువత క్రీడల్లో రాణించాలని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీక ళాశాలలో ఏర్పాటు చేసిన సీఎం కప్ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ బి.నాగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డి, ఎంపీఓ రాజు, ఎపీఎం రాంప్రసాద్, ఏపీఓ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి ఖదీర్, పీఈటీలు మణి, శోభ పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

అడ్డగూడూరు : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంపీపీ దర్శనాల అంజయ్య, మండల స్పెషల్ అఫీసర్ కృష్ణయ్య అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సీఎం కప్ క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ, సర్పంచ్‌లు బాలెంల తివేణి, పరమేష్, జోజి, సత్తయ్య, బాలు, ఎంపీటీసీ భారతమ్మ ఎంపీడీఓ చంద్రమౌళి, మండల వైద్యాధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : గ్రామీణ క్రీడాకారులను క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ×సీఎం కప్‌¤ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, తహసీల్దార్ వీరాబాయి, ఎంపీడీఓ బాలశంకర్, మండల ప్రత్యేకాధికారి విద్యాసాగర్, ఎంపీఓ మాజీద్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, ఆత్మ కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేశం, కౌన్సిలర్లు చక్రపాణి, కర్నాటి రవి, గుండు మధు, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు ముత్యాల మహిపాల్ రెడ్డి, పగిళ్ల సుధాకర్‌రెడ్డి, చంద్రంయాదవ్, మహేశ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, పీడీ భావన పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సీఎం కప్ పోటీలు నిర్వహిస్తుందని ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం అన్నారు. మంగళవారం మండలంలోని సీఎం కప్ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత, ఎస్ఐ దొమ్మేటి నాగరాజు, మండల ప్రత్యేక అధికారి రాజారామ్, ఎంపీడీఓ బండారు యాదగిరి, బహుమతుల దాత పోతిరెడ్డిపల్లి సర్పంచ్ గనగాని మాధవిమల్లేశం గౌడ్, ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి, ప్రధాన ఉపాధ్యాయులు టి. గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరు : గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ప్రభుత్వం సీఎం కప్ నిర్వహిస్తుందని ఎంపీపీ రచ్చ కల్పన, జెడ్పీటీసీ గోరుపల్లి శారద, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి అన్నారు. మంగళవారం మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, మండల ప్రత్యేక అధికారి కె.యాదయ్య, ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్ రెడ్డి, తహసీల్దార్ షేక్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, స్థానిక ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీఓ రవూఫ్‌అలీ, ఫిజికల్ డైరెక్టర్లు రాంరెడ్డి, సీహెచ్.యాదయ్య, ధనలక్ష్మి, రామానుజమ్మ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రాంపాక నాగయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, పానుగుండ్ల విష్ణు, రచ్చ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

తుర్కపల్లి: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికే సీఎం కప్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని రాంపూర్ మోడల్ స్కూల్లో సీఎం కప్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్యామ్‌సుందర్, సర్పంచ్‌లు ఇమ్మడి మల్లప్ప, మంజులమహేందర్, ఎంపీడీఓ ఉమాదేవి, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎస్ఐ రాఘవేందర్‌గౌడ్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తున్నాయని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో గల మహాత్మా జ్యోతి భాపూలే బీసీ గురుకుల పాఠశాలలో మంగళవారం సీఎం కప్ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, తహసీల్దార్ పద్మ సుందరి, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మచ్చ శ్రీనివాస్ గౌడ్, గొడుగు చంద్రమౌళి, ఎంపీఓ మాలిని, హెడ్మాస్టర్ పెండెం నాగార్జున, పీఈటీ గడసంతల భాస్కర్, చంద్రమౌళి, నర్సింహ పాల్గొన్నారు.

మోటకొండూర్: సీఎం కప్ పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పైళ్ల ఇందిర, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం సీఎం కప్ పోటీలను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ వీరస్వామి, ఎస్సై మధుసూదన్, ఇల్లందుల మల్లేష్‌గౌడ్, బీస కృష్ణంరాజు, మల్లేష్‌యాదవ్, గడసంతల మధుసుదన్, కొరటికంటి వినోద్, ఎండీ బురాన్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : క్రీడలు శారీరదారుఢ్యాన్ని పెంపొందిస్తాయని ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరిగౌడ్, జెడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞానప్రకాష్ రావు, సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీటీసీ దాచపల్లి రాజు, తహసిల్దార్ రవికుమార్, ఎపీఓ దినకర్, ఎస్ఐ సుధాకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు మహేదర్‌రెడ్డి, పీడీ రాములు, పీఈటీలు రీటా, గోపాల్, రహ్మాన్, సంపత్, మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికి తీసేందుకే క్రీడా పోటీలు

గుండాల : గ్రామీణ క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా పోటీలు ఎంతో దోహద పడతాయని ఎంపీపీ తాండ్ర అమరావతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిందం వరలక్ష్మి, ఎంపీటీసీ కుంచాల సుశీల, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు దార సైదులు, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ.ఖలీల్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ.షర్ఫోద్దిన్, మండల రైతు కోఆర్డినేటర్ గడ్డమీది పాండరి, మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ, ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, తహసీల్దార్ జ్యోతి, ఎంపీఓ జనార్దన్‌రెడ్డి, మోత్కూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : టాస్ వేసి క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవి



మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రచ్చ కల్పన



రామన్నపేట : క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ జ్యోతి, జెడ్పీటీసీ లక్ష్మి



రాజాపేట : సీఎం కప్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

బీజేపీ ఆటలు సాగవు

చౌటుప్పల్ : రాబోయే రోజుల్లో బీజేపీ ఆటలు సాగవని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ అన్నారు. మండల పరిధిలోని నేలపట్ల గ్రామంలో మంగళవారం జరిగిన సీపీఎం ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికల ఫలితాలే అంతటా పునరావృతమవుతాయన్నారు. కార్యక్రమంలో బూర్గు కృష్ణారెడ్డి, తడక మోహన్, గడ్డం వెంకటేశం, తడక పారిజాత, చెన్నబోయిన వెంకటేశం, దబ్బటి బక్కయ్య, యనమల్ల సంజీవ, సప్పిడి రాంరెడ్డి, రామాంజనేయులు, కృష్ణ, అశోక్, శంకర్, వాణి, లలిత, అరుణ తదితరులు ఉన్నారు.

నిందితుడిని శిక్షించాలి

భూదాన్‌పోచంపల్లి : మండల పరిధిలోని ఓ గ్రామంలో వృద్ధురాలిపై లైంగికదాడికి యత్నించిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆలిండియా బేడ బుడిగ జంగాల జేఏసీ సంఘాల జాయింట్ సెక్రటరీ కళ్లెం ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ నిందితుడికి చట్టరిత్యా శిక్షించడంతో పాటు బాధితురాలికి తగిన న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ బేడ బుడిగ జంగాల సంఘం ప్రెసిడెంట్ పోచానపు బాలనర్సింహ, పోచానపు శ్రీనివాస్, ప్రహ్లాద్, శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు.

రేపు మున్సిపల్ సమావేశం

భువనగిరి టౌన్ : రీజినల్ రింగ్ రోడ్డు(త్రిబుల్ ఆర్) అంశంపై చర్చిచేందుకు ఈ నెల 18న ఉదయం 11 గంటలకు భువనగిరి మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

చౌటుప్పల్ : యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా వార్ రూంపై పోలీసులు దాడి చేయడాన్ని నిరసిస్తూ పట్టణ కేంద్రంలో మంగళవారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎలుగు రాంబాబు, పస్తం సైదులు, మల్లేష్, కల్లెం గోపి, శివ, మధు, జశ్వంత్, భావేష్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు

వలిగొండ : మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రం - 1లో సబ్సిడీపై ఇచ్చే జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏఓ అంజనీదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 కేజీల బస్తా రూ.842 చెల్లించాలన్నారు. విత్తనాలు కావాల్సిన వారు పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జీరాక్స్ తీసుకుని రావాలన్నారు.

బీబీనగర్: బీబీనగర్‌లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి దీప్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 కిలోల బ్యాగ్ రూ. 843లకు లభించనున్నట్లు ఎకరానికి 15కిలోల విత్తనాలు చల్లవచ్చని తెలిపారు.

ఘనంగా ఫేర్ వెల్ డే

చౌటుప్పల్: పట్టణంలోని శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాలలో మంగళవారం ఫేర్ వెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మయూర్‌రెడ్డి, కరస్పాండెంట్ సుభాష్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఆంజనేయులు, అధ్యాపకులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని కాచారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం బీజేపీ రాష్ట్ర నాయకుడు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా సెంటర్‌లోని రైతులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద కొనుగోలు విషయంలో మాటలకే పరిమితమైందన్నారు. రైతులకు కేసీఆర్ ఉచిత ఎరువులు ఇస్తానని మోసం చేశారన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు గ్రామంలోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గోదాసు లింగస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రంలో కనీస వసతులు కరువయ్యాయన్నారు. మధ్యాహ్న భోజనం చేయడానికి రైతులకు నీడలేదన్నారు. వెంటనే అధికారులు స్పందించి కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరారు.



భూదాన్‌పోచంపల్లి : కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న గోదాసు లింగస్వామి

డెంగీ నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి



రాజాపేట : అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

రాజాపేట : డెంగీ నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ భరత్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో డెంగీపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం కాకముందే డెంగీ నివారణకు జాగ్రత్తలు తీసుకుంటే వర్షాకాలంలో డెంగీ వ్యాధిని నివారించవచ్చని అన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : జాతీయ డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో మంగళవారం డెంగీపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం.హేమంత్‌కుమార్, ఏఎన్‌ఎంలు, ఆశాలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

గుండాల : మండలంలోని అంబాల గ్రామానికి చెందిన రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ పొన్నగాని మహేష్ గౌడ్ రూ.5 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఆయనవెంట మజ్జిగ సాయి, ప్రశాంత్, చంద్రయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

మోత్కూరు: మండలంలోని దాచారం గ్రామానికి చెందిన గుంటోజు మదనాచారి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మాజీ సర్పంచ్ కడమంచి వస్తాద్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.



గుండాల : ఆర్థికసాయం అందజేస్తున్న ఎంపీటీసీ

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

సాక్షి ఎఫెక్ట్..

భువనగిరిటౌన్ : 'కలెక్టరేట్‌లో తాగునీటి తిప్పలు' అనే శీర్షికతో మంగళవారం సాక్షిలో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని స్వయం ఉత్పత్తుల కేంద్రం వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, డీపీఓ సునంద, అన్నపూర్ణ పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

మోత్కూరు : ఈ నెల 18న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బీజేపీ ఓబీసీ మోర్చా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోచం సోమయ్య కోరారు. మంగళవారం మోత్కూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓబీసీ సమస్యలపై బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సమ్మేళనాలు నిర్వహిస్తున్నారన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు ముత్తినేని తిరుమలేష్, బీజేపీ అధ్యక్షులు బయ్యని రాజు, సజ్జనం మనోహర్, కన్నెబోయిన కృష్ణ, సురేష్‌చారి పాల్గొన్నారు.

ఎస్ఐకి సన్మానం

బీబీనగర్: బీబీనగర్ పోలీస్‌స్టేషన్‌కు ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు చేపట్టిన యుగేంధర్‌ను మంగళవారం మాలల సంక్షేమ సంఘం నాయకులు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, భిక్షపతి, రాజేంద్రప్రసాద్, ఉప్పలయ్య, బాలు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

వలిగొండ : రెడ్ల సామాజికవర్గ సంక్షేమం కోసం రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గూడూరు జంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ కమిటీలను బలోపేతం చేయాలన్నారు. ఈ నెల 22న భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించే సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్క సుధాకర్ రెడ్డి, పద్మా రెడ్డి, మెట్టు కొండల్ రెడ్డి, జంగారెడ్డి, పాశం సత్తిరెడ్డి, మామిడి సత్తిరెడ్డి, వరకాంతం రాజేందర్ రెడ్డి, ఫక్కీర్ మోహన్ రెడ్డి, సోలిపురం సంజీవరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ఈ నెల 22న భువనగిరిలో నిర్వహించనున్న రెడ్ల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్నేపల్లి లింగారెడ్డి తెలిపారు. పట్టణ కేంద్రంలోని ఎస్‌ఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం ఆత్మీయ సమ్మేళన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్లు అన్ని గ్రామాల నుంచి రాజకీయాలకతీతంగా పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు సుర్కంటి శ్రీధర్ రెడ్డి, సామ మహిపాల్‌రెడ్డి, ఎన్నేపల్లి రంగారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, ప్రతినిధులు హరినాథ్‌రెడ్డి, సంజీవ రెడ్డి, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.



చౌటుప్పల్ : వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న రెడ్డి సంఘం ప్రతినిధులు

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా : ఎమ్మెల్యే

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని విద్యానగర్, చైతన్యనగర్, మణికంఠ, శాంతినగర్ కాలనీల్లో మంగళవారం ఆయన పర్యటించారు. కాలనీవాసులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.ఆయన వెంట సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ తాడూరి శిరీషపరమేష్, డిల్లీ శంకర్‌రెడ్డి, మండలోజు సుభాష్, ప్రతాప్‌రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, తొర్పునూరి నర్సింహ, జక్కిడి గోపాల్‌రెడ్డి, వీసం చంద్రారెడ్డి, నర్సింహ రెడ్డి, బొడ్డు సంజీవరెడ్డి, డిల్లీ మాధవరెడ్డి, సందగళ్ల నాగరాజు, సురేందర్‌రెడ్డి, ఎంఎస్.గౌడ్, రాజు, మెండె మల్లేషం, శేఖర్ పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంగళవారం దామెర గ్రామంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, తహసీల్దార్లు శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రాజ్, ఎంపీపీ గుత్తా ఉమాదేవి, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, సింగిల్‌విండో చైర్మన్లు చింతల దామోదర్‌రెడ్డి, జక్కిడి జంగారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విప్‌కు వినతి

యాదగిరిగుట్ట రూరల్: తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లాలని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ ఆలేరు నియోజకవర్గ వీఆర్ఏలు మంగళవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీతను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తమకు పే స్కేలుతో పాటుగా, 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. ఐదు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని డిగ్రీ విద్యార్హత గల వీఆర్ఏలకు జూనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల జేఏసీ చైర్మన్ పసుల రమేష్, జిల్లా కన్వీనర్ గోపాల దశరథ, సలహాదారులు నల్ల గిరిరావు, వీఆర్ఏలు శ్యామలత, బిక్షపతి, నరేందర్, మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

యోగా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : యోగా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బోధిధర్మ యోగా అండ్ హెల్త్ అసోషియేషన్ అధ్యక్షుడు సీత భాస్కర్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో బోధిధర్మ యోగా అండ్ హెల్త్ అసోషియేషన్, జిల్లా క్రీడల యువజన సర్వీసుల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు యోగా శిక్షణ ఇస్తామని, శిక్షణ పూర్తయిన తరువాత సర్టిఫికెట్స్ కూడా అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో శిక్షకురాలు కొయ్యడ సంధ్య, అసోషియేషన్ నాయకులు చింతకింది కిరణ్, కేమ విష్ణుమూర్తి, లింగస్వామి, దోర్నాల రత్నం, సైకిలాబ్ తదితరులు పాల్గొన్నారు.

బోగ శ్రీరాములుకు నివాళి

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కార్యాలయంలో బోగ శ్రీరాములు వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బోగ శ్రీరాములు ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మామిడాల భిక్షపతి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు కళ్లెపు అడివయ్య, డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఇక్కిరి శ్రీనివాస్, కుమారస్వామి, నాగరాజు, బీరయ్య, నాగరాజు, సిద్దేశ్వర్, మోతిలాల్, స్వామి తదితరులు పాల్గొన్నారు.